# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

https://epaper.telanganaveena.com/

DYNAMIC 5:00PM

శనివారం /17.02.2024


## మేడారం జాతరకు ప్రత్యేక రైళ్లు



**తెలంగాణవీణ,మేడారం :** మేడారం వెళ్లే భక్తులకు రైల్వేశాఖ గుడ్ న్యూస్ చెప్పింది. భక్తుల కోసం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈనెల 21న మహాజతర జరుగనున్న నేపథ్యంలో ప్రత్యేక జన సాధారణ రైళ్లు నడపనున్నట్లు సికింద్రాబాద్ దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. సికింద్రాబాద్ నుంచి వరంగల్ వరకు ఐదు రోజుల పాటు, అలాగే నిజామాబాద్ నుంచి వయా సికింద్రాబాద్, వరంగల్ మధ్య 4 రోజుల పాటు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటుగా కాగజ్ నగర్ నుంచి వరంగల్ వరకు మరో ప్రత్యేక రైలు అందుబాటులో ఉందన్నారు. రైల్వే స్టేషన్ నుంచి నేరుగా మేడారానికి ప్రత్యేక బస్సులను ఆర్టీసీ నడుపుతున్నందున భక్తులకు ప్రయాణం సుగమం అవుతుందని.. ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని క్షేమంగా దర్శనం చేసుకుని ఇళ్లకు తిరిగి వెళ్లాలని రైల్వే అధికారులు కోరారు.

# కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీఎం రేవంత్



* కాంగ్రెస్ తరపున కేసీఆర్ కు గ్రీటింగ్స్ తెలిపిన రేవంత్
* మంచి ఆరోగ్యంతో సంపూర్ణ జీవితాన్ని గడపాలని ఆకాంక్ష
* ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇవ్వాలని విన్నపం

**తెలంగాణవీణ,హైదరాబాద్ :** అసెంబ్లీ వేదికగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శాసన సభ్యుడిగా, మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా, 10 సంవత్సరాలు తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించి.. 40 సంవత్సరాలు రాష్ట్ర రాజకీయాల్లో, దేశ రాజకీయాల్లో తన పాత్రను పోషించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారికి.. కాంగ్రెస్ పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు. భగవంతుడు వారికి మంచి ఆరోగ్యాన్ని ఇచ్చి.. తెలంగాణ పునర్నిర్మాణంలో వారి పాత్ర పోషిస్తూ.. ప్రతిపక్ష నాయకుడిగా సభను సజావుగా నడవడానికి.. తెలంగాణ సమాజాన్ని అభివృద్ధి పథం వైపు నడిపించడానికి.. వారికి పూర్తి స్థాయిలో దేవుడు శక్తినివ్వాలని.. కోరుకుంటున్నా అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## హాట్ హాట్ గా తెలంగాణ అసెంబ్లీ..



**తెలంగాణవీణ,హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్ గా కొనసాగుతున్నాయి. రాష్ట్రంలోని ప్రాజెక్టుల నిర్మాణంలో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తూ శాసనసభలో పవర్ పాయింట్ ప్రజెంటెషన్ ఇచ్చింది. దీనిపై దీర్ఘకాలిక చర్చలో భాగంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి హరీశ్ రావు మధ్య మాటల యుద్ధం కొనసాగుతుంది. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. మేము మాట్లాడుతుంటే ఇంకో సభ్యులకు అనుమతి ఇవ్వకండి.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సత్యదూరమైన విషయాలు బుక్ లో పొందుపరిచారు అని పేర్కొన్నారు. ఆయకట్టు రెండు చోట్ల రెండు రకాలగా చెప్పారు.. వాస్తవం మాత్రం ఇంకోలా ఉందన్నారు. ఇక, ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 2014కి ముందు అంటే నిజాంకి ముందు ఆ తర్వాత అని చెప్పుకొచ్చారు. ఇక, నిజాం అప్పటి నుంచి నిధులు ఖర్చు పెట్టారా?.. రాయలసీమ లిఫ్ట్ గురించి అబద్ధాలు రాశారు అంటూ హరీశ్ రావు అన్నారు.. దీనికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్ ఇస్తూ.. హరీష్ సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని పేర్కొన్నారు. కేసీఆర్, జగన్ అనేక సందర్భాల్లో నీటి వాటాపై చర్చ చేశారు.. కేంద్రం నుండి లేఖ వచ్చింది అపెక్స్ లో పాల్గొనండి అని అన్నారు. అప్పుడు అభ్యంతరం చెప్తే రాయలసీమ ప్రాజెక్టు ఆగేది.. మీటింగ్ కి పోకుండా టెండర్ అయిపోయే వరకూ చుశారు అని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి హరీశ్ రావు రీకౌంటర్ ఇచ్చారు.. వైట్ పేపర్ కాదు ఫాల్స్ పేపర్ ఇది అంటూ విమర్శించారు. ఎన్నికల్లో గోబెల్స్ ప్రచారం చేశారు.. సభలో కూడా గోబెల్స్ ప్రచారం చేస్తున్నారు అని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రాజెక్టులు అప్పగిస్తామని మినిట్స్ మీటింగ్ లో ఉంది.. ఫిబ్రవరి 1వ తేదీ జరిగిన మీటింగ్ లో కూడా ఒప్పుకున్నారు.. ప్రాజెక్టులు కేఆర్ఎంబీకి చెప్పారు అని హరీశ్ రావు చెప్పుకొచ్చారు.

## వైసీపీ ఏడవ జాబితా విడుదల,,



* రెండు మార్పులతో ఏడో జాబితా విడుదల
* కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డికి టికెట్ నిరాకరణ
* పర్చూరు ఇన్చార్జీగా యడం బాలాజీ నియామకం

**తెలంగాణవీణ, ఏపీ బ్యూరో :** రానున్న ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల మార్పు చేర్పులను వైసీపీ నాయకత్వం కొనసాగిస్తోంది. తాజాగా నిన్న రాత్రి వైసీపీ ఏడో జాబితాను విడుదల చేసింది. ఏడో జాబితాలో ఇద్దరికి టికెట్ ను నిరాకరించింది. కందుకూరు ఎమ్మెల్యే మహీధర్ రెడ్డితో పాటు పర్చూరు నియోజకవర్గ ఇన్చార్జీ ఆమంచి కృష్ణమోహన్ కు మొండిచేయి చూపారు. కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జీగా కటారి అరవింద యాదవ్ ను జగన్ రంగంలోకి దించారు. పర్చూరు ఇన్చార్జీగా యడం బాలాజీని నియమించారు. ఈ రెండు నియోజకవర్గాలకు సంబంధించే ఏడో జాబితాను విడుదల చేశారు. మరోవైపు, తనకు చీరాల నుంచి అవకాశం ఇవ్వాలని ఆమంచి కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమంచికి ఎక్కడి నుంచి అవకాశం ఇస్తారనే అంశం ఆసక్తికరంగా మారింది.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు

* విజయవాడ - ఖమ్మం మార్గంలో ట్రాక్ పక్కకు జరిగిన రెండు బోగీలు
* చింతకాని మండలం పాతర్లపాడు వద్ద ప్రమాదం
* కాజీపేట నుంచి విజయవాడ వెళ్లే రైళ్ల నిలిపివేత

## తల్లి కాబోతున్న కియారా అద్వానీ..




**తెలంగాణవీణ,సినిమా :** బాలివుడ్ బ్యూటీ కియారా అద్వాని అటు హిందీ, ఇటు తెలుగు చిత్రాలతో బిజీగా ఉంది.. ఇటీవల తాను ప్రేమించిన సిద్ధార్థ్ మల్హోత్రా ను పెళ్లి చేసుకుంది.. పెళ్లి తర్వాత ఈ బ్యూటీ అస్సలు ఖాళీ లేదని చెప్పాలి.. వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ బిజీగా గడుపుతుంది.. ఇక సోషల్ మీడియాలో కూడా అభిమానులను పలకరిస్తూ వస్తుంది.. తన పర్సనల్ విషయాలు లేటెస్ట్ ఫొటోలతో పాటు సినిమా విషయాలను షేర్ చేస్తుంది.. ఇటీవల పెళ్లి చేసుకున్న ఈ అమ్మడు ఇప్పుడు తల్లి కాబోతుందన్న వార్తలు సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి.. ఈ అమ్మడు ఐదారేళ్ళ పాటు సీక్రేట్ గా ప్రేమించుకున్నారు సిద్ధార్థ్, కియారా. కానిఎక్కడా అఫీషియల్ గా బయటపడలేదు. ట్రోల్స్ పై కూడా పెద్దగా రియాక్ట్ అయ్యేవారు కాదు. తెలివిగా సమాధానం చెప్పి తప్పించుకునేవారు. ఇక సడెన్ గా పెళ్ళి చేసుకుని షాక్ ఇచ్చారు కియారా అద్వానీ-సిద్ధార్థ్ మల్హోత్రా. పెళ్ళి తరువాతా వారు తమ బంధాన్నిఅఫీషియల్ గా అనౌన్స్ చేశారు.. పెళ్ళి బంధంతో ఒక్కటయ్యారు. వీరి పెళ్ళి రాజస్తాన్ లోని ప్యాలస్ లో రంగరంగ వైభవంగా జరిగింది. ఈ పెళ్ళికి కొద్ది మంది బాలీవుడ్ ప్రముఖులు, బంధువులు మాత్రమే హాజరయ్యారు.. పెళ్లి అయిన అందాల షో చెయ్యడం తగ్గించలేదు.. అయితే తాజాగా కియారా అద్వానీ తల్లి కాబోతుంది అంటూ కొన్ని ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇప్పటికే చాలాసార్లు కియరా అద్వాని ప్రెగ్నెంట్ అంటూ వైరల్ న్యూస్ వినిపించినప్పటికీ ఇందులో ఏది నిజం కాలేదు.కానీ ఇటీవల తన భర్తతో దిగిన ఫొటోలలో పొట్ట కాస్త ఎక్కువగా ఉండటంతో ఆమె ప్రెగ్నెంట్ అని తెగ ట్రెండ్ చేస్తున్నారు..మరి దీనిపై కియారా క్లారిటి ఇవ్వాల్సి ఉంది..

## 21 శునకాల కాల్చివేత..

* మహబూబ్‌నగర్ జిల్లాలో నాటుతుపాకులతో దుండగుల స్వైరవిహారం
* తొలుత విషమిచ్చి ఆపై అతి సమీపం నుంచి శునకాలపై కాల్పులు
* నిందితులపై ఆయుధాల చట్టం, జంతువులపై క్రూరత్వం చట్టం కింద కేసులు నమోదు
* నిందితుల కోసం గాలిస్తున్న పోలీసులు

## విశాఖ స్టీల్ ప్లాంట్ లో అగ్ని ప్రమాదం



* తార్ ప్లాంట్ లో నిప్పురవ్వలు పడటంతో చెలరేగిన మంటలు
* మంటలను అదుపులోకి తెచ్చిన ఫైర్ సిబ్బంది
* ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్న వైనం